# హైదరాబాద్‌లో ఐఆర్‌సీ 77వ అంతర్జాతీయ సదస్సు

- డిసెంబర్ 15 నుంచి నాలుగు రోజుల సదస్సు
- ప్రారంభించనున్న సీఎం కేసీఆర్, కేంద్రమంత్రి నితిన్‌గడ్కరీ
- హాజరుకానున్న ఐదువేల మంది ప్రతినిధులు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: డిసెంబర్‌లో జరిగే ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్ (ఐఆర్‌సీ) 77వ అంతర్జాతీయ సదస్సుకు హైదరాబాద్ వేదిక కానున్నది. దాదాపు 18 ఏండ్ల తర్వాత మళ్లీ హైదరాబాద్‌లో ఈ సదస్సు నిర్వహిస్తున్నారు. ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు, కేంద్ర ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్‌గడ్కరీ ప్రారంభించనున్న ఈ సదస్సుకు దాదాపు 5వేల మంది వివిధ రంగాల్లో నిపుణులైన విదేశీ ఇంజనీర్లు, కన్సల్టెంట్ సంస్థల ప్రతినిధులు హాజరవుతున్నారు.డిసెంబర్ 15 వ తేదీన హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో ప్రారంభమయ్యే ఈ సదస్సు 18వ తేదీ వరకు కొనసాగుతుంది. రహదారులు, వంతెనల నిర్మాణాల్లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, నాణ్యత, వివిధ రకాల ముడిసరుకుల వినియోగం వంటి అంశాల్లో ఇంజనీర్ల బృందాలు ప్రజెంటేషన్‌తో పాటు సూచనలు, సలహాలు కూడా ఇస్తారు. రహదారులు, వంతెనల నిర్మాణాల్లో నూతన టెక్నాలజీ ఆవిష్కరణలు, నివేదికలు ప్రధానాంశాలుగా ఉంటాయి. కాగా సదస్సులో ట్రాఫిక్ నిబంధనలు, రాత్రి వేళల్లో లైటింగ్ విధానం, రోడ్డు మలుపుల్లో తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు వంటి అంశాల్లో చర్చలుంటాయి. జీరో ప్రమాదాలే లక్ష్యంగా ముందుకు సాగడానికి కార్యాచరణ రూపొందిస్తారు. రవాణా, ట్రాఫిక్, వైద్య శాఖల ప్రతినిధులను కూడా సదస్సుకు ఆహ్వానించారు.

## 16 నుంచి డీఈవోల సమావేశం

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: కొత్త జిల్లాల ఏర్పాటుతో 31 మంది డీఈవోలతో సమావేశం ఏర్పాటు చేయాలని పాఠశాల విద్యా శాఖ ఏర్పాట్లు చేసింది. ఈ నెల 16 నుంచి మూడురోజులు పరిపాలన విధానం, విద్యా సంబంధ అంశాల పర్యవేక్షణ, మధ్యాహ్న భోజన, పాఠ్యపుస్తకాలు, డిజిటల్ తరగతులు, బయోమెట్రిక్ ఏర్పాటు వంటి అంశాలపై డీఈవోలకు అవగాహన కల్పించనున్నారు. ఈ సమావేశాన్ని డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి ప్రారంభించి, కొత్తగా డీఈవోగా ఇన్‌చార్జీ బాధ్యతలు స్వీకరించిన వారికి దిశానిర్దేశం చేయనున్నట్లు విద్యా శాఖ డైరెక్టర్ జీ కిషన్ తెలిపారు.


గురుకుల టీచర్స్ (PGT/TGT)
PRINCIPALS/JL/DL/GS (EM/ TM)
FREE DEMO 16-10-16 @ 10:04 AM
బాసర
7674883883
8686344155

PRO లు కావలెను
జీతం: 40,000+అలెవెన్స్
జిల్లాకు 7గురు మాత్రమే
వెంటనే సంప్రదించండి
రామప్ప అకాడమి
హన్మకొండ
9492907757
9885767076

కనబడుటలేదు (MISSING)

(Rathan Singh Thakur), Ex. APSRTC
9849886123/8143135469
9989544303 / 040-64561408

